విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

సోమవారం 08 సెప్టెంబరు 2025 8 పేజీలు

రైతులకు ఎరువులు సకాలంలో ఇవ్వాలి

సీపీఐ, రైతు సంఘం

విశాలాంధ్ర-మంగళగిరి : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు, రసాయనాలు, యూరియా సకాలంలో పంపిణీ చేయాలని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎరువుల కొరత కారణంగా రైతులు నల్లబజారుకు బలవుతున్నారని వారు విమర్శించారు. రైతు అవసరాలు సాగు ప్రాంతాల దృష్టిగా ఎరువుల కోటాను సమయానుకూలంగా కేటాయించాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే నిరసనలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పి.సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, టి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అరకొరగా యూరియా.. అన్నదాత ఆక్రందన

- పది ఎకరాలు ఉన్నా ఒకటే కట్ట
- దానికోసం పగలంతా నిరీక్షణ
- నిరాశలో రైతన్న

విశాలాంధ్ర-ఏ కొండూరు: మండలంలో సహకార సొసైటీల ద్వారా నిర్వహిస్తున్న యూరియా అమ్మకాలు పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులకు కావలసిన అన్ని యూరియా కట్టలు అందక అరకొరగా మాత్రమే అందుతుండటంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 7 సహకార సొసైటీల ద్వారా సహకార రెవెన్యూ వ్యవసాయ శాఖల అధికారులు సిబ్బంది దగ్గరుండి మరి యూరియా అమ్మకాలను నిర్వహిస్తున్నారు. రైతులు ఒక యురియా కట్ట కోసం పగలంతా క్యూ లైన్‌లో నిరీక్షించవలసిన పరిస్థితులు నెలకొంటున్నాయి. రోజు అంతా క్యూ లైన్‌లో నుంచున్నా కొందరి రైతులకు ఆ ఒక్క కట్ట కూడా దొరకడం లేదు. దీంతో రైతులు నిరాశతో వెనుతిరిగి పోతున్న సంఘటనలు కనిపిస్తున్నాయి ఆదివారం చీమలపాడు సహకార సొసైటీలో యురియా అమ్మకాలు నిర్వహించగా సహకార సంఘం పరిధిలో ఉన్న చీమలపాడు కృష్ణారావు పాలెం రామచంద్రాపురం కేజీ తండా కోమటి కుంట పెద్దతండ గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు తరలివచ్చారు. అయితే 550 కట్టలు మాత్రమే రావడంతో అవి మధ్యాహ్నానికల్లా అయిపోయాయి. అప్పటివరకు క్యూ లైన్‌లో నుంచున్న రైతులు నిరాశతో వెనుతిరిగారు. పాస్ బుక్కులో ఐదు ఎకరాలు, పది ఎకరాల విస్తీర్ణం ఉన్న ఒక కట్ట మాత్రమే ఇస్తూ ఉండడంతో ఈ ఒక కట్టను మేము ఏమి చేసుకోవాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం రైతులు సాగుచేసిన పత్తి పరి మొక్కజొన్న కూరగాయలు పంటలతో పాటు ఉద్యానవన పంటలైన మామిడి జామ తదితర పంటలకు రెండవ దఫాగా ఎరువులు వేయవలసిన అవసరం ఉందని ఆ ఎరువులలో తప్పనిసరిగా యూరియా కలపాలని రైతులు చెబుతున్నారు. ఏ కొండూరు మండలంలో పత్తి 8 వేల ఎకరాలు వరి 6వేల ఎకరాలు పామ్ ఆయిల్ 1000 ఎకరాలు మిర్చి 600 ఎకరాలు అపరాలు 600 ఎకరాల్లో కూరగాయలు 150 ఎకరాలలో పంటలు సాగు అవుతూ ఉండగా రైతులు సాగు చేసిన ప్రతి పంటకు కొందరు రెండవ దఫా మరి కొందరు మూడో దఫా మిగతా 2 లో

గ్రామాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని వివిధ గ్రామాల్లో కలెక్టర్ డీకె. బాలాజీ ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా రైతులతో ప్రతిచోటా ముఖాముఖి మాట్లాడి యూరియా స్థితిగతులపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. యూరియా నిరంతరం సరఫరా కొనసాగుతుందని రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని వారికి హామీ ఇస్తూ నమ్మకాన్ని కల్గించారు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఇదే సమయానికి 27 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశామని ఈ సంవత్సరం ఇప్పటికే అంతకుమించి యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. గన్నవరం మండలం పురుషోత్తమపట్నంలో రైతులు మాట్లాడుతూ మిగతా 2 లో

చదువును ఆయుధంగా మార్చుకోవాలి: కమిషనర్ 2లో

తెనాలిలో అమర కళాకారుల సంస్మరణ సభలు 3లో

యూరియాపై అసత్య ప్రచారం నమ్మొద్దు: జేసీ 6లో

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనక్కు తీసుకోవాలి

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలి

విశాలాంధ్ర-మంగళగిరి: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ మంగళగిరి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కూటమి ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వేలాది మంది నిరుద్యోగుల మధ్యన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జనవరి ఒకటోవ తేదీన నూతన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని నిరుద్యోగుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన మిగతా 2 లో

30 శాతం మధ్యంతర భృతిని తక్షణమే ప్రకటించాలి: ఏఐఎస్టీఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు డిమాండ్ చేశారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరారు. ఎస్టీయూ జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గ సమావేశం ఆదివారం గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ రిటైర్ అయిన వారికి గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పెండింగ్ డీఏలను ప్రకటించాలి. డీఏ బకాయిలను, 11వ పీఆర్సీ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

గ్రామాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

తమ ప్రాంతాల్లో కొంతమంది ఇప్పటివరకు ఒక కోటా యూరియా కూడా రాలేదని, మరి కొంతమందికి రెండో కోటా రావాల్సి ఉందని, ఎకరాకు 3 కట్టల యూరియా అవసరం ఉందని కలెక్టర్‌కు తెలిపారు. రైతులు కాని వారికి కూడా యూరియా పంపిణీ చేశారని ఫిర్యాదు చేశారు. ఒక ఎకరా ఉన్న రైతుకు 50 ఎకరాలున్న రైతుకు ఒకే విధంగా ఒక యూరియా బస్తాను ఇస్తే ఎలా సరిపోతుందని విషయాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సోమ, మంగళ వారాల్లో యూరియా లోడ్లు సరఫరా అవుతుందని, అందులో వారికి కేటాయిస్తారని, రైతులందరికీ యూరియా తప్పకుండా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. పురుషోత్తమపట్టణంలో కొండపావులూరు గ్రామమార్గంలో ఊరచెరువు నుండి నీరు పొంగి లో లెవెల్ కాజ్వేపై నీరుపారుతూ రాకపోకలకు ఇబ్బంది కలుగుతూ ద్విచక్ర వాహనాలు జారి పడిపోయి వాహనదారులకు దెబ్బలు తగులుతున్నాయని, ఈ ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే ముస్తాబాద్ వెళ్లే రహదారులు, భవనాల రహదారి పక్కన కాలువ కోతకు గురై మట్ట తొలగిపోతోందని, రానున్న రోజుల్లో రహదారి దెబ్బతినే అవకాశం ఉందని గ్రామానికి చెందిన నాయకులు మోహనరావు, ప్రజలు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో గుడివాడ ఆర్డీఓ జి. బాలసుబ్రహ్మణ్యం, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, గన్నవరం వ్యవసాయ శాఖ ఏడి సునీల్ కుమార్, గన్నవరం తహసీల్దార్ శివయ్య, ఉంగుటూరు ఎంపీడీఓ ప్రసాద్, బాపులపాడు తహసీల్దారు మురళీకృష్ణ, మండల వ్యవసాయ అధికారి శివప్రసాద్, పురుషోత్తం పట్నం సర్పంచ్ మాదాల రోహిణీ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనక్కు తీసుకోవాలి

తర్వాత నిరుద్యోగుల్ని పూర్తిగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉపాధి లేక రాపిడో, జొమాటోలలో పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి ఈరోజు ప్రభుత్వం మాట తప్పిందని వాపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కనీసం నిరుద్యోగ భృతి మీద ఒక్కటంటే ఒక్క సమీక్ష కార్యక్రమం కూడా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి పార్టీల రాజకీయ నిరుద్యోగులకు కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర పోస్టులను కల్పించి లక్షల రూపాయలు జీతాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి జాలాది నవీన్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగ యువతకు తక్షణమే ఉద్యోగ భృతి కల్పించాలని జాలాది నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఇంటూరి గోపిరాజు, డి.సిరాజ్, జె.సామ్యూల్, జి.త్రిలోక్, జె.వెంకట నరేంద్ర, ఐ.అశోక్ తేజ, జాలాది ప్రవీణ్, జె.శ్రీకాంత్, జె.సందీప్, జె.కిరణ్, గుమ్మ మణికంఠ, టి.నరేంద్ర, ఎం.హరి, నరసింహం పాల్గొన్నారు.

మధ్యంతర భృతిని తక్షణమే ప్రకటించాలి

డిమాండ్ చేశారు. ఉద్యమ శిక్షణ తరగతులలో పాల్గొనడం ద్వారా కార్యకర్తలు దృఢమైన నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని, త్వరలో ఉపాధ్యాయ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘాన్ని కోరారు. ప్రభుత్వం గతంలో ఇచ్చినటువంటి అనేక ఆర్థిక హామీలను నెరవేర్చటంలో అలసత్వం ప్రదర్శిస్తున్న దృష్ట్యా ఇటువంటి విధానాన్ని ఇకమీదట కొనసాగిస్తే ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని, తదనుగుణంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటించాలని ఏకగ్రీవ తీర్మానం చేస్తూ రాష్ట్ర సంఘానికి పంపాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధన తప్ప ఏ ఇతర బోధనేతర కార్యక్రమాలు లేకుండా చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల జీపీఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని, ఈహెచ్ఎస్/మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లుల విషయంలో నిత్యం ఉత్పన్నమవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు వి.ప్రసాదరావు, సీనియర్ నాయకులు ఇ.అంబరీషుడు, గౌరవాధ్యక్షులు ఎంవీ ప్రసాద్ బాబు, ఆర్థిక కార్యదర్శి యల్.వీరాంజనేయులు, సీనియర్ నాయకులు డీవీ సుబ్బారావు, జి.జోజప్ప, బి.హనుమంత ప్రసాద్, పి.డిబ్బయ్య, వై.మస్తాన్ రావు పాల్గొన్నారు.

అరకొరగా యూరియా.. అన్నదాత ఆక్రందన

ఎరువులు పైర్లకు వేయవలసిన అవసరం ఉంది. ఇప్పటివరకు బ్లాక్ మార్కెట్లలో అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేసిన రైతులు ఇకనైనా తమ కష్టాలు తీరుతాయని ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కే లక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్, వీఆర్వో లక్ష్మయ్య, కోపరేటివ్ సీఈవో కుటుంబరావు, పిఏసిఎస్ చైర్మన్ బెజవాడ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

చదువును ఆయుధంగా మార్చుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద విద్యార్థులు చదువును ఆయుధంగా మార్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్) ఉచిత శిక్షణ శిబిరాన్ని గుంటూరులోని భాష్యం ఆడిటోరియంలో ప్రారంభించారు. మానవత కార్యదర్శి కె.సతీష్ నేతృత్వంలో జరిగిన శిక్షణ శిబిర కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి 8వ తరగతి చదువుతున్న 400 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శిక్షకులు పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు గమ్యాన్ని నిర్దేశించుకుని, క్రమ శిక్షణతో అడుగులు వేస్తే ఆ స్థానాన్ని చేరుకోగలరని తెలిపారు. ఆత్మ విశ్వాసంతో విద్యను అభ్యసిస్తుంటే పేదరికం అడ్డుకాబోదని, మానవత లాంటి సంస్థలు ప్రతిభ గల విద్యార్థులను ఆదుకుంటాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ ద్వారా సంవత్సరానికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్‌షిప్‌ను అందిస్తుందని, తద్వారా ప్రతిభ గల విద్యార్థులకు ఆర్థిక వెసులుబాటుతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ ద్వారా మధ్యలో బడి మానేసే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, ప్రతిభ గల పేద విద్యార్థులకు చేయూతనిస్తూ మనోధైర్యాన్ని నింపుతుందని అన్నారు. అక్షరాస్యతలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో 34వ స్థానంలో ఉందని, దీనిని అధిగమించడానికి రాజకీయాలకు అతీతంగా ఐక్య కృషి జరగాలన్నారు. మానవత కార్యదర్శి కె.సతీష్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన ఎన్ఎంఎం ఎస్ శిక్షణ కార్యక్రమం ద్వారా 80 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆనందదాయకమన్నారు. ఎన్ఎంఎంఎస్ 2025లో 160 మంది ఎంపిక అయ్యేటట్టు కృషి చేస్తామన్నారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ విజిఎస్ పబ్లికేషన్స్ అధినేత ఎస్.రామారావు లక్ష రూపాయల విలువ చేసే ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌తో కూడిన 300 పుస్తకాలను ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నేతలు టి.ధనుంజయ రెడ్డి, ఉప్పల సాంబశివరావు, పి.విమల కుమారి, టీవీ సాయిరాం, చావా శివాజీ, మేకల రామారావు, చావా లక్ష్మీ సామ్రాజ్యం, కె.పావని పాల్గొన్నారు.

నేటి నిరసన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : సీపీఐ, రైతు సంఘం(ఏఐకేఎస్) పిలుపుమేరకు ఈ నెల 8వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సీపీఐ, రైతు సంఘం ఏఐకేఎస్ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా రైతాంగానికి ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు ఈ నెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టబోతున్నారు. ఈ ధర్నాల జయప్రదానికి అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద నియోజకవర్గ సీపీఐ నాయకత్వం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, పట్టణ సీపీఐ కార్యదర్శి రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, సుగుణ, స్వప్నసుధా, తిరుపతమ్మ, కోటేశ్వరమ్మ, సుబ్బులు, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్-సూపర్ హిట్-స్త్రీ శక్తి' సభకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్ హాల్‌లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో "సూపర్ సిక్స్-సూపర్ హిట్-స్త్రీ శక్తి" సభను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

సోమవారం సాయంత్రం 4 గంటలకు భారీ ర్యాలీగా కార్యకర్తలు, అభిమానులు, మహిళా శక్తి ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం పసుపు, జనసేన, కాషాయ పతాకాలతో అలరారనుంది. రాష్ట్ర స్థాయి నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రముఖ ప్రజాప్రతినిధులు సభలో పాల్గొననున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మహిళా సాధికారత గురించి ఈ సభలో నేతలు ప్రసంగించనున్నారు. ఈ సభను ఘనవిజయం చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

తురకపాలెం బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అధికారుల నిర్లక్ష్యంతో మృత్యువాత పడ్డ తురకపాలెం బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ ప్రభుత్వాన్ని కోరారు. తురకపాలెం గ్రామాన్ని ఆమె ఆదివారం సందర్శించి మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా జయసుధ మీడియాతో మాట్లాడుతూ పరిశుభ్రమైన నీరు అందకపోవడం, పారిశుద్ధ్య లోపం, ప్రభుత్వ నిర్లక్ష్యంతో మరణాలు సంభవించాయన్నారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని, ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం చూపించాలని, చదువుకునే పిల్లలకు బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తాగునీరు సదుపాయం కల్పించాలని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించి, మైనింగ్ క్వారీలలో పనిచేసే వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

'అవార్డు మరింత బాధ్యతను పెంచింది'

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా తాను అందుకున్న అవార్డు ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు మరింత బాధ్యతను పెంచిందని దొప్పలపూడి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయురాలు రాచకొండ విజయకుమారి అన్నారు. గుంటూరు రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన గురుపూజోత్సవంలో రాచకొండ విజయకుమారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మెమెంటో, సన్మానం అందుకున్న విషయం విధితమే. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాంత మూర్తి మాట్లాడుతూ అక్షర దీపం గురువే అని అన్నారు. అవార్డు అందుకున్న విజయకుమారికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెంచేలా పాటలు, పద్యాల రూపంలో బోధన చేసేవారని, సెలవు రోజులలో కూడా వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి తరగతులు తీసుకునే వారని కొనియాడారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటున్లు అయిన గుంటూరుసిటీ, విద్యానగర్ 4వ లైను, డోర్.నెం.4-5-29/101a కాపురస్తురాలు కందిమళ్ళ కృపారావు గారి భార్య సృజన గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు చెందిన గుంటూరు డి॥, కొరిటెపాడు సబ్.డి॥, ప్రస్తుతం జి.ఎం.సి. ఏరియాలో చేరిన గోరంట్ల గ్రామం తాలూకు డి.నెం.400 యు.9-57సెంట్లు మింజుమలే వి.జి.టి.ఎం.ఉడా వారి యల్.పి. నెం.387/1995 అప్రూవ్ ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.19, ప్లాట్ నెం.20 దాఖలా చ.గ.486 (240+246) ఖాళీ నివేశన స్థలమును రెండు వేరు వేరు దస్తావేజులు అనగా ది.27-06-2018న దఖలు దస్తావేజు నెం.2800/2018 యస్.ఆర్.ఓ.కొరిటెపాడు మరియు ది.29-04-2006న విక్రయ దస్తావేజు నెం. 5529 / 2006 గా కొనుగోలుచేసిన ఆస్తులకు చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.6679/1995 ది.31-03-1995 యస్.ఆర్.ఓ. గుంటూరు గల దస్తావేజు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకొని ది.25-08-2025న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసుకు పనినిమిత్తం వెళ్ళి పని ముగించుకొని ఇంటికి వెళ్ళు క్రమంలో చూసుకొనగా పై తెలిపిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజులు 6679/1995 కనిపించలేదు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజును ఎవరైనా దుర్వినియోగ పరచినయెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

డి. అరుణ్ కుమార్, అడ్వకేట్
సంగడిగుంట, గుంటూరు. సెల్: 9985760922

CHANGE OF NAME & SURNAME

I, **HANUMAN RAM CHOWDARY** (Old Name), S/o. **PUNMA RAM**, Resident of Door No: 23-10-29, 2nd Floor Venkata Sai Nilayam, Broker Bazar, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name (including surname also) as **HANUMANA RAM** (New Name) S/o. **PUNMA RAM**. Hereafter my name (including surname also) is known as **HANUMANA RAM** (New Name) S/o. **PUNMA RAM**.

CHANGE OF NAME & SURNAME

I, **CHOWDARY JUGATHARAM** (Old Name), S/o. **HANUMANA RAM**, Resident of Door No: 23-10-29, 2nd Floor, Venkata Sai Nilayam, Near Sarada Hotel, Broker Bazar, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name (including surname also) as **JUGTARAM CHOUDHARY** (New Name) S/o. **HANUMANA RAM**. Hereafter my name (including surname also) is known as **JUGTARAM CHOUDHARY** (New Name) S/o. **HANUMANA RAM**.

CHANGE OF NAME & SURNAME

I, **PINKY DEVI CHOWDARY** (Old Name), W/o. **JUGTARAM CHOUDHARY**, Resident of Door No: 23-10-29, 2nd Floor Venkata Sai Nilayam, Broker Bazar, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name (including surname also) as **PINKI DEVI** (New Name) W/o. **JUGTARAM CHOUDHARY**. Hereafter my name (including surname also) is known as **PINKI DEVI** (New Name) W/o. **JUGTARAM CHOUDHARY**.

తెనాలిలో అమర కళాకారుల సంస్మరణ సభలు

విశాలాంధ్ర-తెనాలి : సెప్టెంబర్ 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి దివంగత కళాకారుల సంస్మరణ సభలు తెనాలిలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ తెలిపారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో ఆదివారం జరిగిన సమావేశానికి తెనాలి సిపిఐ సహాయ కార్యదర్శి తుంగ బాలస్వామి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి వల్లెం లక్ష్మి చెన్నకేశవులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ 8వ తేదీ డాక్టర్ రాజారావు సంస్మరణ, 9వ తేదీ రచయితలు సుంకర వాసిరెడ్డి, నార్ల చిరంజీవి, 10వ తేదీ ప్రముఖ సంగీత దర్శకులు సి.మోహన్‌దాస్, తాతినేని పెరుమాళ్ళు, 12వ తేదీ రక్త కన్నీరు నాగభూ షణం, తాపీ రాజమ్మ, విశాలాంధ్ర సౌమిత్రి, 13వ తేదీ ఆచార్య ఆత్రేయ, 14వ తేదీ కొడాలి గోపాలరావు, ఎం.జె.మోహనరావు, 16వ తేదీ డి.వై. సంతప్‌కుమార్, 17వ తేదీ స్థానిక ప్రజానాట్యమండలి అమర కళాకా రులు, 18వ తేదీ ప్రముఖ అభ్యుదయ సినీరచయిత బొల్లిముంత శివరామకృష్ణ, అనిశెట్టి సుబ్బారావు, 19వ తేదీ మహా రచయిత తాపీ ధర్మారావు సంస్మరణ సభలు ప్రతిరోజు సాయంత్రం తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో సాయంత్రం 5 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇస్కఫ్ నాయకురాలు బెజ్జంకి నాగమణి, ప్రముఖ బుర్రకథ కళాకారిణి శివకుమారి, విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తాడే పల్లి : ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు అమ్మిశెట్టి రామారావు జ్ఞాపకార్థం అమరావతి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు వేణు నాదెళ్ల, సౌజన్య కేతినేని ఆధ్వర్యంలో ఆదివారం కుంచనపల్లి ఎంపీయూపీ పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. కంటికి సంబంధించిన వివిధ రకాల జబ్బులు, శుక్లాల పరీక్షను వైద్యులు పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యులు కౌతవరపు పూర్ణ మాట్లాడుతూ సుమారు 200 మందికిపైగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆపరేషన్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అమ్మిశెట్టి శివ మాట్లాడుతూ తన తండ్రి కీర్తిశేషులు అమ్మిశెట్టి రామారావు జ్ఞాపకార్థం సేవ చేసేందుకు ఈ వైద్య శిబిరాన్ని అమరావతి కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో తన తండ్రి పేరుతో మరిన్ని సేవా కార్యక్రమాలు గ్రామస్తుల సహకారంతో చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కౌతవరపు రాజేష్, మండ్రు విజయ్ కుమార్, అమ్మిశెట్టి సురేష్, అమ్మిశెట్టి శ్రీలక్ష్మి, అమ్మిశెట్టి శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని : అనారోగ్యంతో బాధ పడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5 చెక్కులను రూ.4,40,497 మొత్తాన్ని పెదకాకాని మండలంలోని లబ్ధిదారులకు పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రశీదులను ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ప్రతిఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు ధూళి పాళ్ళ నరేంద్రకుమార్‌లకు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మండల టీడీపీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరావు, కొప్పు రావూరు మాజీ సర్పంచ్ వినుకొండ పూర్ణ శంకర్రావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజం కోసం పనిచేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రతిఒక్కరూ శాస్త్రీయ సమాజం కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పిలుపు నిచ్చారు. ఆదివారం మంగళగిరిలోని ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్‌లో జరిగిన జన విజ్ఞాన వేదిక జిల్లా 18వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించ డానికి, మూఢనమ్మకాలను ఎదుర్కోవడానికి 37 ఏళ్ల క్రితం జన విజ్ఞాన వేదిక ఏర్పడిందని తెలిపారు. రాజ్యాంగ అంశాలను రక్షించు కోవాల్సిన అవసరం ఉందని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని సూచించారు. ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందించడానికి వైద్యులు డాక్టర్ ఏవీఎస్ఎన్ ప్రసాద్, ఏఐపిఎస్ఎన్ నాయకుడు టి.శ్రీనివాసరావు తదితరులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు టి.ఆంజనేయులు, సి.హెచ్.ఆదినారా యణ, ఎస్.శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఎం.ఉదయభాస్కర్ అధ్యక్షుడిగా, టి.జాన్ బాబు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి: నగర పరిధిలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి కలిసి 'అన్న దాత పోరు' పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9న మంగళగిరి నియోజకవర్గ రైతులు అందరూ తెనాలి రామలింగేశ్వరపేట ఏ1 కన్వెన్షన్ హాల్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయం వద్ద వినతిపత్రం సమర్పిస్తారని తెలిపారు. ఎరువుల కొరత, గిట్టుబాటు ధరల సమస్యలపై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-తెనాలి : విఎస్ఆర్ & ఎన్‌విఆర్ కలేజి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సందడిగా జరిగింది. 1983-86కు చెందిన జియాలజీ బ్యాచ్ అంతా 40 ఏళ్ళ తరువాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి కుశల ప్రశ్నలు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సీతారామయ్య, సుబ్బారావులను ఘనంగా సత్కరించారు.

కాటూరి హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం : కాటూరి హాస్పిటల్ వారి ఆధ్వ ర్యంలో మండల కేంద్రమైన ఫిరంగిపురంలో 400 మందికి పైగా ఉచిత వైద్య శిబిరం ఆది వారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ సహకా రంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల టీడీపీ అధ్యక్షులు మండవ నరసింహారావు చెప్పారు. తాడికొండ నియోజకవ ర్గంలో నిరుపేదలు కోసం వైద్యంతో పలు సేవా కార్యక్రమాలు అందించా లని ముఖ్య ఉద్దేశంతో ఎమ్మెల్యే ద్వారా ఖరీదైన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలియజేశారు. అనంతరం కాటూరి హాస్పిటల్ కో-ఆర్డినేటర్ తమ హాస్పిటల్ నుంచి జనరల్, కార్డియాలజీ, టీఎన్‌టీ, అలమానాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, జనరల్ సర్జన్, గైనకాలజీ విభాగాలు చెందిన 20 మంది వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొని వివిధ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. అంతేకాకుండా ఈసీజీ, స్కానిం గ్, ఎక్సరే వంటి ఖరీదైన పరికరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. గుంటూరు ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతా ల్లో కాటూరి వారి హాస్పటల్ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పెరికల హృదయ రాజు, అసలు బాబు, అప్పారావు, మాజీ సర్పంచ్ పెద్ద నరసింహారావు, సంపత్ నాగేశ్వరరావు, కొలగాని కొండలు, వేల్పుల గిరిరాజు, మాదాను కిరణ్, వేల్పుల అంకా రావు, పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No : L74999AP1992PLC014392
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004.
0863-2223311 e-mail id : viratcraneindustriesltd@gmail.com Website : www.cranegroup.in

Notice of 33rd Annual General Meeting, Cut Off Date, E-Voting and Annual Report Information

Notice is hereby given that the 33rd Annual General Meeting (AGM) of Virat Crane Industries Limited 'and (the "Company") will be held on Tuesday, 30th September, 2025 at 11.15 A.M. (IST) through Video Conferencing ("VC") I Other Audio Visual Means ("OAVM"), in compliance with the applicable provisions of the Companies Act,2013 read with General Circular numbers 20/2020 , 14/2020, 17/2020 and continuation circular 02/2021 issued on 13-01-2021. and circulars issued in may 2022 by the Ministry of Corporate Affairs (MCA) and Circular number SEBI/HOICFD/CMD1/CIR/P/2020/79 issued by the Securities and Exchange Board of India (SEBI) also extension circulars on May 2022, SEBI Circular No. SEBI/HO/CFD/PoD-2/P/ CIR/2023/4 dated January 5, 2023 issued by SEBI ("Circulars"). (Herein after collectively referred to as "Circulars"), without the physical presence of members at a common venue, to transact the business as set forth in the Notice of the AGM.

In compliance with the above Circulars, electronic copies of the Notice of the AGM (along with instructions for e-voting and participation in AGM through VC/OAVM) and web-link for accessing the Annual Report 2024-25 have been sent/ dispatched through email to all the members, whose email IDs are registered with the Company/ Depository Participant(s) . The Notice of AGM and Annual Report are also available on the website of the Company at https://viratcraneindustries.com and websites at www.bseindia.com respectively.

Pursuant to provision of Section 108 of the Companies Act,2013 read with Rule 20 of the Companies Act (Management and Administration) Rules,2014, as amended, and Regulation 44 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and to ensure wider participation, an e-voting facility through Big Share services Private Limited , has been made available to the members.

The manner in which the members who are holding shares in physical form or who have not registered their email addresses with the company can cast their vote through remote e-voting or through the e-voting system during the meeting;

Members holding shares either in physical form or dematerialized form, as on cut-off date i.e. 23rd September 2025 may cast their votes electronically on the business as set forth in the Notice of AGM through the electronic voting system of CDSL at https://ivote.bigshareonline.com.('remote e-voting'). Members are hereby informed that:

i) The business as set forth in the Notice of the AGM may be transacted through E-voting
ii) The remote e-voting shall commence on 27th September2025, at (9.00 a.m. - IST) and will end on 29th September, 2025 (5.00 p.m. - IST); Remote e-voting module will be disabled after 5:00 p.m. on 29th September, 2025.
iii) Any person, who acquires shares of the Company and becomes a member post-dispatch of the Notice of the AGM and holds shares as on the cut-off date i.e. 29th August, 2025, may obtain the login ID and password by sending request to ivote@bigshareonline.com.
iv) Members may note that:
(a) Remote e-voting module is disabled on https://ivote.bigshareonline.com at 5:00 p.m. on 29th September, 2025 and once the votes are cast by the member, the member shall not be allowed to change it subsequently;
(b) The facility for voting will also be made available during the AGM, and those members present in the AGM through VC/OAVM mode (but who have not cast their vote on the resolutions through remote e -voting) and are otherwise not barred from doing so, shall be eligible to vote through the e-voting system at the AGM; by following the following procedure.
Members may participate/ join in AGM through VC/OAVM by clicking the following link: https://ivote.bigshareonline.com, on the scheduled date and time mentioned in the notice, shareholders may cast their votes by using e voting system provided by the Company on resolutions set out in the notice up on mentioning their details i.e. Name, PAN and no.of shares held at the e voting page provided by the Company.
ii. As per the MCA circulars on conducting of AGM through VC/OAVM the voting at AGM may be conducted through poll by using e voting system provided by the Company or show of hands. If the voting at AGM through VC/OAVM conducted by way of show of hands as may be decided by the Chairman the each shareholder can cast one vote irrespective of their shareholding.
(c) Members who have cast their votes through remote e-voting may attend the AGM through VC/OAVM but shall not be entitled to cast their vote again kindly refer the AGM notice for detailed instructions for remote e-voting and e-voting at AGM.
(d) Only persons whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date shall be entitled to avail the facility of remote e-voting or e-voting at the AGM.

All the shareholders are requested to update their information related to E-mail ID, so that, After successful submission on of the Email ID, Big share services Private Ltd will Email a copy of the Notice of AGM along with the Remote e-voting User ID and Password to the concerned Shareholder.

The Company has appointed K.Srinivasa Rao & Nagaraju Associates., Vijayawada, Company Secretaries, to act as the Scrutinizer to scrutinize the e-voting process in a fair and transparent manner.

Pursuant to Regulation 42 of SEBI (LODR) Regulations 2015 and Section 91 of the Company's Act, 2013 and the applicable Rules there under, the Register of Members and Share Transfer books of the equity shares of the Company will remain closed from Wednesday 24th September 2025 to, Tuesday 30th September 2025 (both days inclusive) for the purpose of AGM.

The members who require assistance to access the facility of e-voting and participate in the meeting through VC /OAVM may contact: M/S bigshare Services pvt Limited contact no: 040 40144582

Place : Guntur
Date : 08-09-2025

For Virat Crane Industries Limited,
Sd/- CS Adi Venkata Rama.R
(Company Secretary & Compliance Officer)

అన్నదాత పోరుకు తరలిరండి

విశాలాంధ్ర- పెదకూరపాడు : సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయం వద్ద ఈ నెల 9వ తేదీ ఉదయం అన్నదాత పోరు కార్యక్రమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపుమేరకు సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయం వద్ద జరగనున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులకు వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. రైతులు వారి పంటకు సరైన గిట్టుబాటు ధర రాక, పంట నష్టపరిహారం అందక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో ఉందని, రైతు కష్టాల్లో ఉంటే ఏరియా బ్లాక్ మార్కెట్‌కు తరలించి దళారీ లబ్ది పొందుతున్నారని నంబూరు శంకరరావు అన్నారు. ఈ అంశం మీద రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 9వ తేదిన అన్ని ఆర్డీఓ కార్యాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'అన్నదాత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో యూరియా కొరతపై, ఎరువుల బ్లాక్ మార్కెట్ పై వైసీపీ తరఫున అన్నదాత పోరు కార్యక్రమం సెప్టెంబర్ 9వ తేదీన నరసరావుపేటలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను వైసీపీ పిఏసి మెంబర్, మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇక్కట్లు పడుతున్నారని, వారికి బాసటగా రైతు సమస్యలపై ఈ నెల 9వ తేదీన అన్నదాత పోరు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. మొదటి నుంచి చంద్రబాబు వ్యవసాయం దండగా అని చెబుతున్నారు. యూరియా కొరతతో రైతులు రోడ్డుకు ఎక్కే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం క్యూ లైన్‌లో చెప్పులు, పాసు పుస్తకాలను ఉంచుతున్నారు. ఈ రాష్ట్రంలో రైతులకు ఒక్క బస్తా కూడా యూరియా ఇచ్చే పరిస్థితి లేదు, టీడీపీ నేతల కమీషన్లతో 700 పైగా యూరియా బస్తాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి నేతలు రేషన్ బియ్యం, ఇసుక మద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని యూరియాను కూడా కమీషన్ల కోసం రైతులను వేధిస్తున్నారన్నారు. యూరియా కోసం రైతులు ఘర్షణలు పడుతున్నారన్నారు. వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆర్బికేల ద్వారా యూరియాని అన్నదాతలకు అందించేవారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న యూరియా బస్తా కోసం రైతులు పడి గాపులు కాస్తున్నారు. ఈ రాష్ట్రంలో అన్నదాతలకు మేలు చేయని కూటమి ప్రభుత్వం ఎందుకు, రైతు సమస్యల పట్టావా గిట్టుబాటు ధరలు లేక మిర్చి, పత్తి, ఉల్లి రైతులు రాష్ట్రంలో అల్లాడుతున్నారని విమర్శించారు.

హత్య కేసులో నిందితుని అరెస్ట్

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని పెదగార్లపాడులో ఇటీవల జరిగిన మహిళ పోలమ్మ హత్య కేసులో నిందితుడు లక్ష్మయ్యను అరెస్టు చేసినట్లు గురజాల డీఎస్పీ జగదీష్ చెప్పారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో అక్కను తన తమ్ముడు హత్య చేసినట్లు తెలిపారు. దాంతో నిందితుడిని గురజాల కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ భాస్కర్, ఎస్సైలు పాపారావు, సౌందర్ రాజన్ ఉన్నారు.

ఊరెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రజలు ఎవరైనా ఊర్లకు వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని దాచేపల్లి సీఐ భాస్కర్ కోరారు. లాక్ హౌస్ మోనిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్ఎంఎస్) ద్వారా ప్రజలు ఇళ్ళలో లేని సమయంలో పోలీసులకు సమాచారం ఇచ్చినట్లయితే వారి ఆస్తులకు పూర్తి రక్షణగా ఈ సిస్టం ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.

CRANE INFRASTRUCTURE LTD.,

CIN No : L45209AP2008PLCO59135

D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004.

✆ 0863-2223311 e-mail ID : craneinfrastructureltd@gmail.com Website: www.cranegroup.in

Notice of 17th Annual General Meeting, Cut Off Date, E-Voting and Annual Report Information

Notice is hereby given that the 17thAnnual General Meeting (AGM) of Crane Infrastructure Limited 'and (the "Company") will be held on Tuesday, 30th September, 2025 at 12.30 P.M. (IST) through Video Conferencing ("VC") I Other Audio Visual Means ("OAVM"), in compliance with the applicable provisions of the Companies Act,2013 read with General Circular numbers 20/2020 , 14/2020, 17/2020 and continuation circular 02/2021 issued on 13-01-2021. and circulars issued in may 2022 by the Ministry of Corporate Affairs (MCA) and Circular number SEBI/HOICFD/CMD1/CIR/P/2020/79 issued by the Securities and Exchange Board of India (SEBI) also extension circulars on May 2022, SEBI Circular No. SEBI/HO/CFD/PoD-2/P/ CIR/2023/4 dated January 5, 2023 issued by SEBI ("Circulars"). (Hereinafter collectively referred to as "Circulars") without the physical presence of members at a common venue, to transact the business as set forth in the Notice of the AGM.

In compliance with the above Circulars, electronic copies of the Notice of the AGM (along with instructions for e-voting and participation in AGM through VC/OAVM) and web-link for accessing the Annual Report 2024-25 have been sent/ dispatched through email to all the members, whose email IDs are registered with the Company/ Depository Participant(s) . The Notice of AGM and Annual Report are also available on the website of the Company at https://craneinfrastructure.com and websites at **www.bseindia.com** respectively.

Pursuant to provision of Section 108 of the Companies Act,2013 read with Rule 20 of the Companies Act (Management and Administration) Rules,2014, as amended, and Regulation 44 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and to ensure wider participation, an e-voting facility through Big Share services Private Limited , has been made available to the members.

The manner in which the members who are holding shares in physical form or who have not registered their email addresses with the company can cast their vote through remote e-voting or through the e-voting system during the meeting;

Members holding shares either in physical form or dematerialized form, as on cut-off date i.e. 23rd September 2025 may cast their votes electronically on the business as set forth in the Notice of AGM through the electronic voting system of CDSL at https://ivote.bigshareonline.com.('remote e-voting'). Members are hereby informed that:

i) The business as set forth in the Notice of the AGM may be transacted through E-voting

ii) The remote e-voting shall commence on 27th September2025, at (9.00 a.m. - IST) and will end on 29th September, 2025 (5.00 p.m. - IST); Remote e-voting module will be disabled after 5:00 p.m. on 29th September, 2025;

iii) Any person, who acquires shares of the Company and becomes a member post-dispatch of the Notice of the AGM and holds shares as on the cut-off date i.e. 29th August, 2025, may obtain the login ID and password by sending request to ivote@bigshareonline.com.

iv) Members may note that:

(a) Remote e-voting module is disabled on https://ivote.bigshareonline.com at 5:00 p.m. on 29th September , 2025 and once the votes are cast by the member, the member shall not be allowed to change it subsequently ;

(b) The facility for voting will also be made available during the AGM, and those members present in the AGM through VC/OAVM mode (but who have not cast their vote on the resolutions through remote e -voting) and are otherwise not barred from doing so, shall be eligible to vote through the e-voting system at the AGM; by following the following procedure.

Members may participate/ join in AGM through VC/OAVM by clicking the following link: https://ivote.bigshareonline.com ,on the scheduled date and time mentioned in the notice, shareholders may cast their votes by using e voting system provided by the Company on resolutions set out in the notice up on mentioning their details i.e. Name,PAN and no.of shares held at the e voting page provided by the Company.

ii. As per the MCA circulars on conducting of AGM through VC/OAVM the voting at AGM may be conducted through poll by using e voting system provided by the Company or show of hands. If the voting at AGM through VC/OAVM conducted by way of show of hands as may be decided by the Chairman the each shareholder can cast one vote irrespective of their shareholding.

(c) Members who have cast their votes through remote e-voting may attend the AGM through VC/OAVM but shall not be entitled to cast their vote again kindly refer the AGM notice for detailed instructions for remote e-voting and e-voting at AGM.

(d) Only persons whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date shall be entitled to avail the facility of remote e-voting or e-voting at the AGM.

All the shareholders are requested to update their information related to E-mail ID, so that, After successful submission on of the Email ID, Big share services Private Ltd will Email a copy of the Notice of AGM along with the Remote e-voting User ID and Password to the concerned Shareholder.

The Company has appointed K.Srinivasa Rao & Nagaraju Associates., Vijayawada, Company Secretaries, to act as the Scrutinizer to scrutinize the e-voting process in a fair and transparent manner.

Pursuant to Regulation 42 of SEBI (LODR) Regulations 2015 and Section 91 of the Company's Act, 2013 and the applicable Rules there under, the Register of Members and Share Transfer books of the equity shares of the Company will remain closed from Wednesday 24th September 2025 to, Tuesday 30th September 2025 (both days inclusive) for the purpose of AGM.

The members who require assistance to access the facility of e-voting and participate in the meeting through VC / OAVM may contact: M/S bigshare Services pvt Limited contact no: .040 40144582

For Crane Infrastructure Limited,
Sd/- CS Nehal Vyas
(Company Secretary & Compliance Officer)

Place : Guntur
Date : 08-09-2025

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర-వెల్దుర్తి : ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధి అర్జీ దాఖలు చేసుకొగా మంజూరైన చెక్కులను ఆదివారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం సహాయనిధి ద్వారా మాచర్ల నియోజకవర్గానికి కోట్లది రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 87 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.81.97 లక్షలు విలువ చేసే నగదు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్క్వాఎస్‌పై తనిఖీ చేసిన డీసీహెచ్ ప్రసూన

విశాలాంధ్ర-గురజాల : నగర పంచాయతీ గురజాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో జరగనున్న ఎన్క్వాఎస్ కార్యక్రమం నేపథ్యంలో డీసీహెచ్ ఎస్.ప్రసూన ఆదివారం తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్క్వాఎస్ అనగా జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు అని ఇది ఆసుపత్రిలో ప్రజారోగ్య సౌకర్యాల సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక సమగ్ర కార్యక్రమం అని అన్నారు. ఈ ప్రమాణాలు ఆసుపత్రి సౌకర్యాలు, రోగి హక్కులు, క్లినికల్ కేర్, ఇన్ఫెక్షన్ నియంత్రణ, నాణ్యత నిర్వహణ వంటి అనేక రంగాలపై దృష్టి పెడుతుందని అన్నారు. ముందుగా ఆమె ఆసుపత్రి ప్రాంగణం మొత్తం పరిశీలించి రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పరిశీలించిన అనంతరం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ సుధీర్, డాక్టర్ సురేష్, హెడ్ స్టాఫ్ జయ, వెంకయ్య, శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానంపై అపోహలు విడనాడండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నేత్రదానం గురించి ప్రజల్లో అర్థం లేని అపోహలు, మూఢనమ్మకాలు ఇంకా ఉన్నాయని, వాటిని విడనాడి మరణించిన వారి నేత్రాలను దానం చేసేలా ప్రోత్సహించాలని పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.విద్య అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్య మాట్లాడుతూ వ్యక్తి మరణానంతరం కూడా వారి కళ్ళు జీవించే ఉంటాయన్నారు. నేత్రదానం చేసిన వారు మరణానంతరం ఆరు గంటల లోపు మరణించిన వారి నుంచి కార్నియాను సేకరించి అవసరమైన అందులకు అమర్చడం ద్వారా వారికి దృష్టిని తిరిగి ప్రసాదించవచ్చు అన్నారు. నేత్రదానాన్ని సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రతిఒక్కరూ నేత్రదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తమ బృంద ప్రతినిధులు కరపత్రాలను పంచుతూ గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు పట్టణాలలో గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రూపా ప్రియదర్శిని, జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, షేక్ లియాఖత్ ఆలీ, మాచర్ల జకరయ్య, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళులు

విశాలాంధ్ర - కంకిపాడు: స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్తు పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ సీనియర్ నేత పోతురాజు నాగే శ్వరరావు పిలుపునిచ్చారు. విద్యుత్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఉప్పులూరు, కంకిపాడులో అమరులైన వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ 25 ఏళ్ళక్రితం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి, ప్రజలపై మోయలేని భారాన్ని వేసిందని, ఆ భారాలకు ప్రభుత్వం వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నాటి ప్రభుత్వం ఆందోళనకారులపై బాష్ప వాయువు, నీటి ఫిరంగులు, లాఠీచార్జీలు, అశ్విక దళాలతో విరుచుకుపడటమే కాకు ండా, కాల్పుల ద్వారా ముగ్గురు కార్య కర్తలను పొట్టన పెట్టుకుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బండి ప్రేమ్ కుమార్, సీపీఎం నాయకులు పంచకర్ల రంగా రావు, నరేష్, జి కుమారి, కలపాల మురళీ, మంచాల చంటి, వణు కూరు రమేష్ పాల్గొన్నారు.

యూరియా సరఫరా కొనసాగుతుంది

విశాలాంధ్ర- కూచిపూడి : యూరియా సరఫరా పై రైతులకు ఏ విధమైన అపోహ వద్దని మండలంలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగేందుకు జిల్లా అధికారుల సహాయ సహకారాలతో చర్యలు చేపడతామని తహసీల్దార్ కే మస్తాన్ భట్లపెనుమర్రు, పెదసనగల్లు, కూచి పూడి, పెదపూడి, అయ్యంకిలో, ఎంపీడీవో డి సుహాసిని భట్లపెను మర్రు, కూచిపూడి, కారకంపాడు, చినముత్తేవి, కోసూరులలో ఏవో బి సురేష్ బాబు నాయక్ నిడుమోలు, మంత్రిపాలెం, అవురుపూడి, పాలంకి పాడు, కోసూరు, కాజలలో ఆది వారం వేర్వేరుగా గ్రామాలలో రైతులతో ముఖాముఖి మాట్లాడి సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగానే అధికారులు ఆయా ప్రాంతాలలో గలఫర్టిలైజర్స్ యజమాన్యంతో సైతంచర్చలు నిర్వహించి రైతులకు సజావుగా ఎమ్మార్పీ ధరకే రైతులకు, కౌలు రైతులకు సైతం విక్రయాలు నిర్వహించి అందరికీ యూరియా సరఫరా అయ్యే విధంగా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పాలక మండలి సభ్యులు, సీఈవోలు అవసరమైతే సొసైటీల పరిధిలోగల గ్రామాలలోకి యూరియా తీసుకువెళ్లి రైతులకు పంపిణీ చేయడానికి నిర్ణయాలు తీసుకోవాలని పీఏసీఎస్‌లకు సూచించారు. అధికారులు కల్పించిన అవగాహన సదస్సులలో వారితో పాటు ఆయా మేజర్ గ్రామాల కార్యదర్శులు వి. ప్రభుకుమార్, ఈదే హనుమాన్‌గౌడ్, ఎన్ శ్రీలక్ష్మి, రాంబాబు, ఆర్ ఐ ఏ విజయ దుర్గ లతోపాటు మైనర్ పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నున్న పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రి సహకారంతో నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో సహకార సంఘం బహుళ ప్రయోజనాల భవనం లోని కన్నిగంటి తల్లీ పిల్లల క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరం ఆదివారం జరిగింది. నున్నతోపాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులకు ఆయుష్ ఆసుపత్రి డాక్టర్లు ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో షుగర్, బీపీ, సాధారణ పరీక్షలతోపాటు ఈసీజీ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. నున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి తొలుత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు ఆయుష్ ఆసుపత్రి యాజమాన్యం ముందుకొచ్చి వైద్య నిపుణులను పంపించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పామర్తి శ్రీనివాసరావు, నున్న పాల సమితి అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గంపా శ్రీనివాస్ యాదవ్, సొసైటీ సీఈఓ తాడంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గతంలో ఇవ్వని రైతులకు ప్రాధాన్యత

మాజేరులో యూరియా పంపిణీ చేసిన ట్రైనీ కలెక్టర్

విశాలాంధ్ర - చల్లపల్లి : మండల పరిధిలోని మాజేరు సొసైటీలో ఆదివారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. సొసైటీకి 20 టన్నుల యూరియా రాగా, గతంలో ఇవ్వని రైతులకు మొదట ప్రాధాన్యత ఇచ్చి వారికి తొలుత యూరియాను అందచేశారు. ట్రైనీ కలెక్టర్ పర్వీన్ జహీదా మాజేరు సొసైటీని సందర్శించి యూరియా పంపిణీని ప్రారంభించారు. సొసైటీ పరిధిలో రైతుల వివరాలు, ఇప్పటి వరకూ ఎంత యూరియా పంపిణీచేశారు. తదితర వివరాలు తెలుసుకుని అధికారులకు సూచ నలు చేశారు. గ్రామానికి యూరియా రావటంతో ఉదయాన్నే రైతులు సొసైటీ వద్దకు చేరుకుని యూరియా కోసం గుమిగూడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా సొసైటీ ఆధ్వర్యంలో షామియానా, కుర్చీలు ఏర్పాటుచేసి తాగునీటి సౌకర్యం కల్పించారు. సొసైటీ చైర్పర్సన్ తిరుమలశెట్టి బాలనాగేశ్వరరావు, సీఈవో ఎస్.ఎస్.చక్రపాణి, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వో పరిశ కిరణ్ కుమార్, ఎస్ఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం తదితరులు యూరియా పంపిణీలో పాల్గొన్నారు.

19 నుండి ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): షాపింగ్ పరంగా సౌలభ్యానికి సంబంధించిన అపూర్వమైన వేడుకలో భాగ ంగా, భారతదేశపు మార్గదర్శక త్వరిత వాణిజ్య వేదిక ఇన్‌స్టామార్ట్, తమ ప్రారంభ వార్షిక మెగా సేల్, భారతదేశపు అత్యంత వేగవంతమైన అమ్మకం అయిన ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ అమ్మకం, కొనుగోలు దారులకు వేగవంతమైన డెలివరీతో పాటుగా ఉత్తేజకరమైన ఆఫర్లను సైతం అందిస్తుంది. ఈ సేల్ ఈ నెల 19 నుండి 28 వరకు ఇన్‌స్టామార్ట్ యాప్, స్విగ్గీ యాప్ రెండింటి లోనూ అందుబాటులో ఉండ నుంది. ఈ సేల్ కాలంలో కస్టమర్లు 50-90 శాతం తగ్గింపుతో భారీ రాయితీలను ఆశించవచ్చు.

రామలింగారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు : మాజీ మంత్రి కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : వైసీపీ నాయకులు గాదిరెడ్డి రామలింగారెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం రూరల్ మండలంలోని లింగవరంలో మాజీ సర్పంచ్ గాదిరెడ్డి రామలింగారెడ్డి మృతి చెందడంతో మాజీ మంత్రి కొడాలి నాని వైసీపీ నాయకులతో కలిసి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామలింగారెడ్డి అనుబంధం మర్చిపోలేనిది. ఆయన కుటుంబంలో నేను ఒకడిని, పితృ సామానుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఏనలేనివని అయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అయన వెంట వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, పట్టణాధ్యక్షుడు గోర్ల శ్రీను, నాయకులు పాలడుగు రాంప్రసాద్, కందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర-పెడన:పెడన మండలం కవిపురం పీఏసీఎస్‌లో సభ్యుడు పుప్పాల మాణిక్యాలరావు ఇటీవల మృతి చెందారు. జనతా ఇన్సూరెన్స్ పథకం కింద అతని కుటుంబానికి రూ.2రెండు లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును మృతుని భార్యకు కృష్ణ ప్రసాద్ అందజేశారు. అలాగే మరో సభ్యుడు అచ్యుత వీరన్న ఇటీవల మృతి చెందగా అతని కుటుంబానికి సొసైటీ తరపున మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు అందించారు. కార్యక్ర మంలో అర్జా వెంకట నగేష్, సీరం ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టి శ్రీనివాసరావు, సర్పంచి పుప్పాల స్వరూపారాణి, నాని, సొసైటీ సీఈఓ జన్యావుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భార్యభర్తల పై దాడి ...తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వినాయక నిమజ్జం ఊరేగింపులోని ఆకతాయిలు భార్యభర్తలపై దాడికి పాల్పడ్డారు. ఆ దాడిలో భార్యభర్తలకు తీవ్రగాయాలైయ్యాయి. ఈ ఘటన ఆదివారం విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన భార్యభర్తలు డాబా కొట్ల సెంటర్‌లో డెయిరీ వ్యాపా రం నిర్వహిస్తుంటారు. అర్ధరాత్రి డెయిరీ షాప్ ముందు వినాయక నిమజ్జం ఉరేగింపు వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని యువకులు డెయిరీ వ్యాపారీ బైక్‌ను తాళంతో తీసే ప్రయత్నం చేశారు. తన బైక్ ఎందుకు తీస్తున్నారని అడిగినందుకు ముగ్గురు యువకులు కలిసి భార్యభర్తలపై పిడిగుద్దులు కురిపించాడు. ఆ భార్యభర్తలకు తీవ్రగాయాలైయ్యాయి. స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు జరిగిన ఘటన పై దర్యాప్తు చేస్తున్నారు.

కత్తితో దాడి...ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వినాయక నిమజ్జంకు సంబంధించి ఇద్దరు, మరో ఇద్దరు గొడవ పడ్డారు. నిమజ్జంలో అయిన తరువాత కత్తితో దాడులకు దిగారు. ఈ ఘటన ఆదివారం విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కృష్ణలంకకు చెందిన యువకులకు చిన్నపాటి గొడవ జరిగింది. వినాయక నిమజ్జంలో అయిన తరువాత కూరగాయలు కోసే కత్తితో దాడులకు పాల్పడ్డాడు. రాణిగారితోటకు చెందిన రవికాంత్, రమేష్, ఆటోడ్రైవర్ నాగరాజు అతని స్నేహితుడు కుమార్‌లు నలుగురు కలిసి కొట్టుకున్నారు. గొడవ ముగిసిన తరువాత ఇంటికి వెళ్లి ఆటోడ్రైవర్ నాగరాజు కూరగాయాలు కోసే కత్తితో రవికాంత్, రమేష్‌పై దాడికి పాల్పడ్డాడు. రక్తపుగాయాలైన వీరిద్దరిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

టికెట్ తనిఖీ సిబ్బంది కోసం బయో మెట్రిక్ సైన్-ఆన్ - సైన్-ఆఫ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : డిజిటలైజేషన్ దిశగా, టికెట్ తనిఖీ కార్యకలాపాలను మరింత రియల్ టైమ్,పారదర్శకంగా మార్చే దిశగా దక్షిణ మధ్య రైల్వే టికెట్ తనిఖీ సిబ్బంది కోసం బయోమెట్రిక్ సైన్-ఆన్‌ను ప్రవేశపెట్టడం ద్వారా మరో అడుగు ముందుకు వేసింది.జోన్ వ్యాప్తంగా 6 ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టిటిఈ) లాబీలు సికింద్రాబాద్, కాచి గూడ, విజయవాడ, గుంతకల్, గుంటూరు,నాందేడ్ స్థానాలను బయో మెట్రిక్ సైన్-ఆన్/సైన్-ఆఫ్ ప్రవేశపెట్టారు. త్వరలో ఈ వ్యవస్థను జోన్ అంతటా ఉన్న మొత్తం 73 టిటిఈ లాబీలకు విస్తరించనున్నారు.గతంలో టికెట్ తనిఖీ సిబ్బంది యొక్క సైన్-ఆన్/సైన్-ఆఫ్ కార్యకలాపాలు యూజర్ నేమ్, పాస్‌వర్డ్ ఉపయోగించేవారు. ఇప్పుడు టికెట్ తనిఖీ సిబ్బంది లాగిన్ విధానాన్ని క్రమబద్ధీకరించడానికి, టిటిఈ లాబీలలో ఆధార్ ఆధారిత బయో మెట్రిక్ సైన్-ఆన్/సైన్-ఆఫ్ కార్యకలాపాలను ప్రవేశపెట్టారు.టికెట్ తనిఖీ సిబ్బంది యొక్క లాగిన్/లాగ్అవుట్ సమయాలను రియల్ టైమ్ ప్రాతిపదికన రికార్డ్ చేయవచ్చు.జోన్‌లో ఈ సాంకేతిక పురోగతిని అమలు చేసినందుకు ఎస్సీఆర్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వాణిజ్య సిబ్బందిని అభినందించారు. డిజిటల్ టెక్నాలజీలను అమలు చేయడంలో జోన్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని, ఈ బయోమెట్రిక్ సైన్-ఆన్, సైన్-ఆఫ్ వ్యవస్థ అలాంటి మరొక డిజిటల్ చొరవ అని ఈ వ్యవస్థలో పారదర్శకతను మరింత విస్తరిస్తుందన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: దానగూడెంలో దళితులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన అగ్రకులాల వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి తారక ప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొందరు కత్తులతో విహారం చేస్తున్నారని, కొందరు కించ పరుస్తూ ఫ్లెక్సీలు పెడుతున్నారన్నారు. వారి మీద ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ ప్రభుత్వం వచ్చినా దళితులమీద దాడులు ఆగ టం లేదన్నారు. గుంటూరు జిల్లా తురక పాలెంలో వ్యాధి బారినపడి 30 మంది దళితులు మరణించారని వెంటనే అక్కడ వైద్య సహాయం అందించి కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.

అధికారులను మభ్యపెట్టడం తగదు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, విచారణకు వచ్చిన అధికారులకు వాస్తవాలు తెలియకుండా అధికార కూటమి పార్టీల నేతలు తప్పుదోవ పట్టించటం తగదని సీపీఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు అన్నారు. గ్రోమోర్ కేంద్రం వద్ద యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు చేరి, అర్ధరాత్రి నుంచి వేచి చూసిన విషయం వాస్తవమని, వీరిని అదుపు చేసేందుకు పోలీసుశాఖ రక్షణచర్యలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ విషయమై సీపీఐ పార్టీ ఆందోళనకు సమాయత్త మవ్వగా, విచారణకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా ఆదివారం విస్సన్న పేట వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆమెను ముందుగానే అధికారపార్టీ నేతలు కలిసి, మండలంలో యూరి యా కొరత లేదని, రైతులందరికీ అవసరమైన స్థాయిలో యూరియా ఉందని తప్పుదోవ పట్టించడాన్ని ఆయన తప్పు పట్టారు.

యూరియాపై అసత్య ప్రచారం నమ్మొద్దు : జేసీ

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో యూరియా నిల్వ కొరత ఉందని, కొద్దిపాటి నిల్వ ముందున్న రైతులకే అందుతోందంటూ సోషల్ మీడియా ద్వారా జరిగే ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా సూచించారు. విస్సన్నపేట గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఆమె తిరువూరు ఆర్డీవో డా.కె.మాధురితో కలిసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులను నేరుగా కలుసుకుని, యూరియా వినియోగం, మార్కెట్లో లభ్యతపై అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారం కారణంగా రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇలా ప్రచారం చేస్తున్నవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. వారితోపాటు విస్సన్నపేట తహశీల్దారు కె.లక్ష్మీకళ్యాణి, కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక సత్తుపల్లి రోడ్డులోని పెద్దచెరువు వద్ద రైతులు ఆమెకు వినతిపత్రం ఇచ్చారు. చెరువును కొందరు ఆక్రమించి, పూడ్చివేస్తున్నారని, చెరువు, సాగునీటి వనరుల ఉనికికి ఇది ముప్పుగా మారిందని వారు పేర్కొన్నారు. చెరువులో నెలకొన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర-తిరువూరు: ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ, ఎం.రవి కుమార్ రెడ్డి ఆదే శాల మేరకు, కేవీ సుధాకర్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో, సిబ్బంది తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఏ కొండూరు మండలంలో, చీమలపాడు 28 క్వార్టర్ బాటిల్స్, రామచంద్రాపురం గ్రామంలో 29 క్వార్టర్ బాటిల్స్, తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో 20 క్వార్టర్ బాటిల్స్ చొప్పున మొత్తం 77 బాటిల్స్‌ను స్వాధీనపరుచుకొని, వారి మీద కేసులు నమోదు చేసి స్టేషన్‌కు అప్పగించారు. ఈ దాడుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామశేషయ్య, హెచ్‌సీలు కె.మధు, సీహెచ్.కేశవరావులు వారి సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

వీఆర్‌కు ఎస్సై దుర్గా మహేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వినాయక నిమజ్జనంలో మహిళలను కించ పరిచేలా మాట్లాడిన అజిత్‌సింగ్ నగర్ ఎస్సై దుర్గామహేశ్వరరావును వీఆర్‌కు పంపుతూ విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాలు జారీ చేశారు. అర్ధరాత్రి వినాయక నిమజ్జనం సమయంలో డీజేను నిలిపి వేయాలని చెప్పే ప్రయత్నంలో సంయమనం కోల్పోయి మహిళలను కించ పరిచే విధంగా ఎస్సై ప్రవర్తించారు. దీంతో ఎస్సై దుర్గా మహేశ్వరరావును వీఆర్‌కు అటాచ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

దేవాలయాలు మూసివేత

విశాలాంధ్ర-కూచిపూడి : సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం మండ లంలోని దేవాలయాలు, మందిరాలు మూసివేశారు. ఉదయం 10 నుంచి 12 గంటల లోపు మహా నైవేద్యం సమర్పించి తలుపులకు అర్చకులు తాళాలు వేశారు. సోమవారం దేవాలయాల శుభ్రపరిచిన అనంతరం దేవేరులకు సంప్రోక్షణ, స్నపన, అలంకారం తరువాత ఉదయంఏడు నుంచి తొమ్మిది గంటల లోపు భక్తుల దర్శనార్థం తలుపులు తీరుస్తామని వివరించారు. దీనిలో భాగంగానే కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర దేవాలయం ఆదివారం ఉదయం 10 గంటలకు మూసివేసిన అర్చక స్వాములు సోమవారం ఉదయం 9 గంటలకు తెరుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం పాలకమండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటించిన అధికారుల బృందం

విశాలాంధ్ర-చల్లపల్లి : యూరియా కొరత నేపథ్యంలో ఆదివారం అధికారుల బృందం గ్రామాల్లో పర్యటించారు. ఏవో కె. మరళీకృష్ణ, తహసీల్దార్ డి. వనజాక్షి, ఎంపీడీవో ఎవి.రమణలు మూడు బృందాలుగా కార్యదర్శులు, వీఆర్వోలు, వీఏఏ లతో కలిసి గ్రామాల్లో పర్యటించి రైతులతో సమావేశమై యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులకు అవసర మైన యూరియా మరింతగా అందు బాటులోకి రానుందని చె ప్పారు. ప్రవేటు దుకాణాలు, సొసైటీలను సందర్శించారు. చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి లక్ష్మీపురంలో ప్రవేటు దుకాణాలు తనిఖీచేశారు. లక్ష్మీపురంలో ప్రవేటు దుకాణాలకు 14 టన్నుల యూరియా రాగా ఒక దుకాణంలో దగ్గరుండి పంపిణీని పర్యవేక్షించి రైతులతో మాట్లాడారు. మరో దుకాణంలో యూరియా విక్రయాలపై రికార్డులు పరిశీలించి గోదామును తనిఖీచేశారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచ కుండా విక్రయాల్లో ఎటు వంటి అవకతవకలకు తావివ్వ కుండా ఉండాలని వ్యాపారులకు స్పష్టం చేశారు. ఆయా కార్యక్ర మాల్లో ఆర్ఐ ఘంటసాల కృష్ణ మోహన్, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

వినాయకుని గుడిలో నగదు చోరీ

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి లోని (పెదన నగలురోడ్డు) కూచిపూడి-పెదపూడి వర్తక సంఘకళ్యాణమండపంలోని శ్రీ సంపత్ వినాయకుని గుడిలో గల రెండు హుండీలలో నగదు చోరీకి గురైంది. రెండు మూడు నెలల క్రితం ఒకసారి హుండి పగలగొట్టి డబ్బులు అపహరణ చేసిన అనంతరం పోలీసుల సూచనలతో వర్తక సంఘ కళ్యాణమండప నిర్వాహకులు యాజమాన్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆ వ్యక్తులను గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శనివారం అర్ధరాత్రి జరిగిన చోరీలో ఈ రెండు హుండీలలో వేలాది రూపాయల నగదు అపహరణ పాలైనట్లు దేవాలయ నిర్వాహకుల సమాచారం. అదుపులో చోరీ చేసిన వ్యక్తులైన ఇరువురిని పోలీసులు విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. కళ్యాణమండప నిర్వాహకులలో ఒకరైన తాతా వెంకటస్వామి (కరెంటు వెంకటస్వామి) పోలీసులకు మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

గోదా గోపి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- సంఘటనా స్థలంలో ధర్నాకు దిగిన మృతుడి గ్రామస్తులు
- పిల్లలకు దారి చూపించండి మృతుడి భార్య స్వాతి ఆవేదన

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : సెప్టెంబర్ 3 తారీఖున జూపూడి పేలుడు సంఘటనలో తీవ్రగాయాలపాలై హాస్పిటల్ చికిత్స పొందుతూ గోదా గోపి అనే రోజువారి కూలీ మృతి చెందాడు. బాధితులు మృతి చెంది మూడు రోజులైనా తమను ఎవరు కనీసం పట్టించుకోలేదని గ్రామస్తులు సంఘటన స్థలంలో ధర్నాకు దిగారు. మృతుడి భార్య స్వాతి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, తన ఇద్దరు పిల్లల అభిరామ్ (9), భార్గవ్ (6) భవిష్యత్తు తండ్రి మృతితో ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తుంది. వెంటనే ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసి ంది. కంచికచర్ల ఎంపీటీసీ సభ్యులు ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సంఘటన జరిగి ఇన్ని రోజులైనా పేలుడుకు సంబంధించిన విచారణ నతనడకన సాగు తుందని, వెంటనే జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్పందించి బాధితుడు కుటుంబానికి రూ.30 లక్షల ప్రకటించాలని డిమాండ్ చేశారు. మృతుడి తల్లి కృష్ణవేణి మాట్లాడుతూ ముసలి వయసులో తన మనవళ్ల పోషణ ఎలా చేయాలో తెలియడం లేదని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణం బ్రహ్మపురం 22 వార్డులో గల తాడిశెట్టి సత్యనారాయణ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు క్షణాల్లోనే వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఎవరికి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన తనను ఆదుకోవాలని బాధితుడు సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఓటరు జాబితా క్రమబద్ధీకరణ జరిగేనా...!

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్రవ్యాప్తంగా అధికారులు ఓటరు జాబితా క్రమబద్ధీకరణ చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది నవంబరు నెలలోగా ఈ జాబితాల క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని ఈ ఆదేశాల్లో పేర్కొంది. ఈ ప్రక్రియ అనంతరం డిసెంబరులో స్థానిక సంస్థల రిజర్వేషన్ల ఖరారు, వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికల ప్రక్రియ కూడా పూర్తి చేయాలనేది ఈ ఆదేశాల సారాంశం. ప్రతి ఎన్నికల సమయంలో ఓటరు జాబితాల క్రమబద్ధీకరణ విస్సన్నపేట మండలంలో మొక్కుబడిగా సాగుతోందనే విమర్శలు పలు వర్గాల నుంచి వస్తున్నాయి. సుమారు రెండు దశాబ్దాల నుంచి ఒక ప్రాంతంలోని ప్రజలంతా పలు ప్రాంతాల్లోని వార్డుల్లో ఉండటం, కొన్ని ప్రాంతాల ఓటర్లు కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి, ఓటు హక్కు వినియోగించుకోవలసి రావటం ఇందుకు నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి. 1997లో విస్సన్నపేటలో ఎన్టీఆర్ కాలనీ ఏర్పాటు చేశారు. అప్పటికే విస్సన్నపేట గ్రామంలోని పలు ప్రాంతాల ప్రజలు అక్కడికి చేరుకుని, శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. నాటి నుంచి నేటి వరకు ఈ కాలనీకి ప్రత్యేక వార్డు కేటాయింపు కానీ, ఇక్కడికి సమీపంలో ఉన్న వార్డులో వీరిని ఓటర్లుగా చేర్చటం కానీ జరగలేదు. దీంతో ఈ ప్రాంతంలోని ప్రజలు ఒక్కొక్క కుటుంబం ఒక్కొక్క వార్డుల్లో ఓటర్లుగా ఉండి, ఓటు హక్కు వినియోగానికి పలు ప్రాంతాలకు వెళుతున్నారు. 2006లో విస్సన్నపేటకు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని కోలేటి ఎస్సీవాడ సమీపంలో రాజీవ్‌నగర్ కాలనీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇక్కడా అదే పరిస్థితి. కోలేటి ఎస్సీవాడ ప్రాంతం 7వ వార్డులో ఉండగా, దానికి సమీపంలో ఉన్న సుమారు 300 కుటుంబాల ప్రజల ఓట్లు పంచాయతీలోని అన్ని వార్డుల్లోనూ కొనసాగుతున్నాయి. కోలేటి ఎస్సీవాడ, రాజీవ్‌నగర్ ప్రాంతాలకు కలిపి ఇదే ప్రాంతంలోని పాఠశాలలో పోలింగ్‌బూత్ అవకాశం ఉన్నా, వీరంతా ఒక వార్డులో లేరనే సాంకేతిక సమస్య కారణంగా ఇరు ప్రాంతాల ప్రజలకు ఇక్కడ పోలింగ్‌బూత్ ఏర్పాటు కాలేదు. దీంతో సుమారు రెండు, మూడు కిలోమీటర్ల దూరంలోని పోలింగ్ బూత్‌లకు వెళ్లి వీరు ఓటు వేయాల్సి ఉండగా, వృద్ధులు, వికలాంగుల పరిస్థితి దయనీయమై, ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తాజాగా జరిగే క్రమబద్ధీకరణలో అయినా ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

సెక్యూరిటీ ఏజెన్సీలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో వేలాది మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్న సెక్యూరిటీ ఏజెన్సీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ సెక్యూరిటీ మెంబర్స్ అసోసియేషన్ (పాస్మా) రాష్ట్ర అధ్యక్షుడు రాజులపాటి నాగేంద్రరావు కోరారు. గాంధీనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సెక్యూరిటీ ఏజెన్సీలు అనేక కష్టనష్టాల మధ్య నడుస్తున్నాయి. సంస్థ యాజమాన్యాలు పాలనా ఒత్తిళ్లు, నిబంధనలతో కూడిన వేధింపులతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ప్రభుత్వం నుంచి సరైన మద్దతు లభించకపోవడం వల్ల ఏజెన్సీలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయన్నారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మోటూరి శంకర్రావు మాట్లాడుతూ "ఈ సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసే పనిలో తాను ముందుండి కృషి చేస్తాను. సెక్యూరిటీ రంగం పెరుగుదల కోసం ప్రభుత్వం చట్టబద్ధమైన విధానాలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బి.నాగేశ్వరరావు,ఒంగోలు వెంకటేశ్వర్లు, సుమన్ నారాయణ దేవిడ్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా నుండి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం ఆలయాలు మూసివేత

విశాలాంధ్ర-పమిడిముక్కల: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మంటాడ వెంకన్న ఆలయంతో పాటు మండలంలోని అన్ని దేవాలయాల్లో మహానివేదన అనంతరం దేవాలయాలను అధికారులు సమక్షంలో మూసివేశారు. సోమవారం శుద్ధి అనంతరం భక్తులకు యధా ప్రకారం దర్శనాలు జరుగుతాయని మంటాడ ఇఓ హరి దుర్గా నాగేశ్వరరావు తెలిపారు.

నవంబర్ 3న కూచిపూడికి ప్రవచనకర్త చాగంటి రాక

విశాలాంధ్ర-కూచిపూడి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారు, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్తచాగంటి కోటేశ్వరరావుతో పాటు 200 మందికి పైగా సభ్యుల బృందంనవంబరు మూడవ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు కూచిపూడి విచ్చేయనున్నారు. ఇదే విషయాన్ని ఆయన శిష్యులు వెల్లడి చేశారు. ఆయన నవంబరు ఒకటి నుంచి మూడవ తారీకు వరకు దివిసీమలోని ప్రముఖ క్షేత్రాలైన కూచిపూడి, మొవ్వ, ఘంటసాల, నడకుదురు, మోపిదేవి, పెదకళ్ళేపల్లి, హంసలదీవి తదితర క్షేత్రాల సందర్శనలో భాగంగా ఆఖరి రోజైన సోమవారం కూచి పూడిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద గల సిద్దేంద్ర యోగి వేదికపై ఆయన మనవరాలుతోపాటు, కాకినాడకు చెందిన నాట్య కళాకారిణి, కూచిపూడి కళాకారులు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించనున్నారు. దీని సందర్భంగానే ఆయన శిష్య బృందం కూచిపూడి లోని శివాలయం, శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య పీఠా లను పరిశీలించి ఈ విషయాలను వెల్లడించారు. మూడు రోజులు వీరంతా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో బస చేయనున్నట్లు వివరించారు. వీరికి కూచిపూడి దేవాలయం పాలక మండలి ఉపాధ్యక్షుడు పసుమర్తి నారాయణ మూర్తి, కార్యదర్శి భాగవతుల బాలకృష్ణ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి భాగవతుల శరత్చంద్ర, సలహా మండలి సభ్యులు భాగవతుల బుచ్చిబాబు స్వాగతం పలకగా, అర్చకుడు పెనుమూడి సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాపులకు ఇచ్చిన హామీలపై

అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టత ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కాపులకు జనాభా ప్రాతిపదికన 12% ప్రత్యేక రిజర్వేషన్ల అమలు,బీసీలకు విద్య, ఉద్యోగాలలో కూడా 34% రిజర్వేషన్ల అమలు, కాపులు మినహా ఇతర పేద ఓసీలకు ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్ల కొనసాగింపు అంశాలపై కూటమి ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలి అని కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న శాసన సభ, శాసనమండలి సమావేశాలలో మూడు అంశాలపై వారి వైఖరిని స్పష్టం చేయాలని రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వం తల్లిదండ్రుల పాత్ర పోషించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సమధర్మాన్ని, సమన్యాయాన్ని, సహజన్యాయాన్ని, సామాజిక న్యాయాన్ని పాటించాలన్నారు.ఎవరెంతో వారి కంత, మేమెంతో మాకంత అనే సూత్రాల ప్రకారం విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు అందరికీ సమానంగా కల్పించాలన్నారు. బీసీలకు గాని ఇతర ఓసీలకు గాని ఇబ్బంది లేకుండా కాపు, తెలగా, బలిజ, ఒంటరి సామాజిక వర్గాలవారికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలోనూ, స్థానిక సంస్థలలోనూ, నామినేటెడ్ పోస్టులలోనూ, నామినేటెడ్ వర్కులలోనూ జనాభా ప్రాతిపదికగా 12% ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మా జనాభా ప్రకారం మాకు ఎంతమాత్రం న్యాయం జరగడం లేదన్నారు.జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం పారదర్శకమైన గణాంకాలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికగా మా వాటా మాకు ఇవ్వాలన్నదే అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టులు, నామినేటెడ్ వర్కులలోనే కాదు, విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలలో కూడా 34% రిజర్వేషన్లు అమలు చేయాలి. కాపులు మినహా ఇతర పేద ఓసీలకు బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య, వెలమ, కమ్మ, రెడ్డి తదితరులలోని పేదలకు ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లు కొనసాగిస్తే అందరికీ సమన్యాయం, సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలోనూ, నామినేటెడ్ పోస్టులలోనూ, నామినేటెడ్ వర్కులలోనూ 34% రిజర్వేషన్లు సాధ్యమైనప్పుడు కాపు, తెలగ, బలిజ, ఒంటరిలకు జనాభా ప్రాతిపదికగా 12% ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయడానికి ఇబ్బంది ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల నిమిత్తం మహిళకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-పెడన:గూడూరు మండలంలోని కప్పలదొడ్డి గ్రామంలో చేనేత కుటుంబానికి చెందిన మరకా శ్రీలక్ష్మి అనే మహిళకు గత కొన్ని నెలల నుండి కాలుకి ఇన్ఫెక్షన్ సోకి బాధపడుతూ ఉంది. ఇప్పటికే వైద్య ఖర్చుల నిమి త్తం చాలా ఖర్చయిందని ఇంకా కొన్ని నెలలు వైద్యం చేపించాలని ఏదైనా ఆర్థిక సహాయం చేయమని దేవాంగ యూత్‌ని కోరారు. ఈ నేపథ్యంలో దేవాంగ యూత్ సేవా సమితి సభ్యులు సదరు ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులనుదేవాంగ యూత్ సేవా సమితి, దేవల మహర్షి, దేవాంగ యూత్ పెడన అనే దేవాంగ కుల బాంధవుల వాట్సాప్ గ్రూపులలో పెట్టడం జరిగింది. ఇలా మొత్తం రూ.55 వేలు దేవాంగ యూత్ వారు సమీకరించారు. ఈ మొత్తాన్ని ఆదివారం కప్పలదొడ్డి గ్రామంలోని శ్రీలక్ష్మి ఇంటికి వెళ్లి దేవాంగ యూత్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కప్పలదొడ్డి గ్రామం సర్పంచ్ యక్కల నాగరాజు,మాజీ సర్పంచ్ కట్ట మునేశ్వరరావు, లైబ్రరీ అధ్యాపకులు పేరిశెట్టి నాగ రవి హాజరయ్యారు. కార్యక్ర మంలో దేవాంగ యూత్ సభ్యులు ఊటుకూరి సుధీర్ కుమార్, పుచ్చల సుబ్రమ ణ్యం, బూసం దణపతి, ఉట్ల మల్లికార్జున, బట్ట కోటశివకృష్ణ పాల్గొన్నారు.

బెల్టు షాపులు జోరు మహిళలు బేజారు

విశాలాంధ్ర-తిరువూరు: నియోజక వర్గంలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది పల్లెల్లో పట్టణాలు అనే తేడ లేకుండా ఎక్కడికక్కడ దుకాణాలను దర్జాగా నిర్వహి స్తున్నారు. నిర్వాహకులు కొన్ని చోట్ల ధరలు పెంచి బహిరంగ విక్రయాలు చేపడుతున్నారు. అయిన సంబధిత ఎక్సైజ్ శాఖ అధికరులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రజల నుండి సర్వత్ర విమర్శలు వినపడుతున్నాయి బెల్టుషాపులు నిర్వహిస్తే బెండు తీస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించిన క్షేత్ర స్థాయిలో మాత్రం భిన్న పరిస్థితులు కనపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఐతే చిన్న చిన్న శీతలపానీయ దుకాణాలు ఫ్రైడ్ రైస్ బళ్లు, బడ్డీ దుకాణాల వ్యాపారులు వద్ద మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.ఈ బెల్టు దుకాణాలు నిర్వహణ వెనుక అధికార ప్రతిపక్ష ద్వితీయ శ్రేణి నాయకులు ఉండటంతో ఎక్సైజ్ అధికారులు చూసినట్లు వ్యవహరిస్తున్నారు. అనే మాటలు నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నాయి. మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగడంతో ఈ బెల్టు దుకాణాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందనే చెప్పవచ్చు. నియోజకవర్గంలో తిరువూరు, ఎ. కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండల పరిధి గ్రామాల్లో సుమారు 400 నుంచి 500 వందల వరకు బెల్టు దుకాణాలు నిర్వహణ జరుగుతుంది అంటే అధికార పార్టీ నాయకులు అండదండలు తో పాటు ఎక్సేంజ్ శాఖ తీసుకునే మామూళ్లు అనే చెప్పవచ్చు ఏది ఏమైనప్పటికీ బెల్ట్ దుకాణాలు సంఖ్యను గ్రామీణ ప్రాంతాల్లో తగ్గించక పోతే రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో మహిళ ఓటర్లు చేతిలో చేదు అనుభవాలను చవి చూడక తప్పదు కూటమి ప్రభుత్వానికి ఇంతల బెల్టు దుకాణాలును జాతీయ రహదారులు వెంబడి నిర్వహిస్తున్న ఎక్సేంజ్ శాఖ చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కాని ప్రశ్న అనే చెప్పాలి. మద్యం తాగితే మందు బాబులకు వచ్చే కిక్కు ఏమో గానీ ఈ బెల్టు దుకాణాలు కు ఒక నిర్ధిష్ట సమయం కూడా లేదు వీరు తెల్లవార్లు మద్యపాన ప్రియులకు మద్యాన్ని అమ్ముతూనే ఉంటారు బెల్టు దుకాణాదారులు కూలీ-నాలీ చేసుకొని వచ్చిన డబ్బుతో బెల్టు దుకాణాల వద్ద కూర్చుని మద్యం సేవించి కుటుంబలను గుల్ల చేసుకుంటూ అనారోగ్యాల పాలు అవుతున్నారు. బెల్టు దుకాణాలు సంఖ్యను నియంత్రించకపోతే గొందు గొందుకు బెల్టు దుకాణాలు వెలుస్తాయి అని సర్వత్ర విమర్శలు వినపడుతున్నాయి.నియోజవర్గ స్థాయిలో ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు వీడి చర్యలు తీసుకోవాలని అధికారాలను జిల్లా కలెక్టర్‌ను నియోజకవర్గ మహిళలు వేడుకుంటున్నారు.

విశాలాంధ్ర

నగరంలో కిష్కింధపురి చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో కిష్కిందపురి చిత్ర యూనిట్ సందడి చేసింది. తాను తొలిసారిగా హారర్ చిత్రంలో నటించానని ఈనెల 12న తాను నటించిన కిష్కిందపురి చిత్రం విడుదల కానుందని ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కోరారు.బందర్ రోడ్డు లోని ఒక హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర హీరో బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ డైరెక్టర్ కౌశిక్ ఈ కథని గత ఏడాది ఫిబ్రవరిలో చెప్పారు. చాలా నచ్చింది. జూలై నుంచి షూటింగు మొదలు పెట్టాం. చాలా ఇంట్రెస్టింగ్ హారర్ బ్యాక్ డ్రాప్ ఉన్న కథ అని అన్నారు. ఇప్పటివరకు చాలా హారర్ కథలు వచ్చాయనీ అయితే ఈ కథ మాత్రం చాలా యూనిక్‌గా ఉంటుందనీ హారర్ థ్రిల్లర్, హారర్ మిస్టరీ ఈ రెండిటి బ్లెండ్‌తో చాలా కొత్తగా ఉంటుంద న్నారు. ఒక రేడియో నుంచి వచ్చే వాయిస్ దాని చుట్టూ ఉండే హారర్ ఎలిమెంట్స్ ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేయడం జరిగిందనీ. ఇప్పటివరకు ఇలాంటి హారర్ థ్రిల్లర్ రాలేదనీ తెలిపారు. ఈనెల 12న విడుదల కానున్న కిష్కిందపురి చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలన్నారు. అనంతరం హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ తను చిన్నప్పటి నుంచి హారర్ చిత్రాలు చూస్తూ పెరిగానని తనకు హర్రర్ చిత్రాల్లో నటించడం ఎంతో ఇష్టమని అన్నారు. ఈ చిత్రంలో తాను దెయ్యం రూపంలో ప్రేక్షకులను భయపెడతానని తెలిపారు. చైతన్య భరద్వాజ్ ఈ చిత్రానికి మంచి మ్యూజిక్ అందించారని హారర్ చిత్రాలకు మ్యూజిక్ బాగుంటేనే ప్రేక్షకులు ఇష్టపడతారని కొన్ని సన్నివేశాలు శబ్దాలతోనే భయం కలిగిస్తాయని చెప్పారు. విజువల్ ఎఫెక్ట్స్ కూడా క్వాలిటీ గా వచ్చాయని ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు చాలా చక్కగా తీశారని తెలిపారు. బెల్లంకొండ శ్రీనివాస్ తో తాను నటించిన రాక్షసుడు సినిమా సూపర్ హిట్ అయిందని అలాగే కిష్కింధపురి చిత్రం కూడా విజయవంతం అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్స్ లో మాత్రమే చూడాలని సౌండ్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పారు. ఈనెల 12వ తేదీన తమ చిత్రం విడుదలవుతుందని ప్రేక్షకుల వీక్షించి విజయవంతం చేయాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే..పోరాటం ఉధృతం

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విజయవాడ నగర 12వ మహాసభలో వెంకట సుబ్బయ్య

విశాలాంధ్ర - విజయవాడ : రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకుండా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచినా, భవన నిర్మాణ కార్మికుల కోరికలను తీర్చలేదని మండిపడ్డారు. బిల్డింగ్ వర్కర్ యూనియన్ విజయవాడ నగర 12వ మహాసభ దాసరి భవనంలో ఆదివారం జరిగింది. తొలుత యూనియన్ ప్రధాన కార్యదర్శి పల్లా సూర్యారావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు విజయవాడ బిల్డింగ్ వర్కర్ యూనియన్ నగర అధ్యక్షులు పసుపులేటి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని కూటమి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, నేటికీ బోర్డు ఏర్పాటు చేయకపోగా, సమస్యల పరిష్కారంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల వెంకటరమణ మాట్లాడుతూ, ఎన్నికల్లో కూటమీ ప్రభుత్వం బూటక హామీలు ఇచ్చి కార్మికులను మోసం చేసిందన్నారు. ఇకనైనా కార్మికుల గురించి ఆలోచించాలని, నలేనిపక్షంలో ఉద్యమం తప్పదన్నారు. సీపీఐ ఎన్‌టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు అండదండగా నిలుస్తామని మాట ఇచ్చిన కూటమి సర్కార్ మాట తప్పిందన్నారు. సిపిఐ నగర ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ, విజయవాడలో లక్ష మంది భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అల్లాడుతన్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మికుల కోర్కెలు తీర్చాలని డిమాండు చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ాష్ట్ర అధ్యక్షులు బుజ్జి, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివరావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనా రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-కంచికచర్ల : పెద్దాయనా బాగున్నారా.. పాడి పంటలు ఎలా ఉన్నాయి? సమృద్ధిగా ఎరువులున్నాయి.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ గ్రామాల్లో రచ్చబండ వద్ద రైతులను కలిసి కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ముచ్చటించారు. జిల్లాలో పలు గ్రామాల్లో పర్యటనలో భాగంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆదివారం కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో పలువురు రైతులను కలిసి ఎరువులు పై ఆందోళన చెందాల్సిన పనిలేదంటూ భరోసా కల్పించారు. రైతులకు ఇబ్బంది లేకుండా నిరంతర పర్యవేక్షణతో యూరియా, ఇతర ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతోందని.. అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సరైన అవగాహనతో ప్రభుత్వ సేవల సద్వినియోగంతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నదాతలకు భరోసా కల్పించారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన అగ్రికల్చర్ అవుట్‌రీచ్ (జన జాగృతి) కార్యక్రమం జరిగింది. రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార, మార్క్‌ఫెడ్ తదితర శాఖల అధికారుల పర్యవేక్షణలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఎరువులపై అవగాహన కల్పించారు. మీకు తోడుగా మేమంతా ఉన్నాం.. అంటూ ఎరువుల వివరాలను తెలియజేస్తూ భరోసా కల్పించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఉదయం నుంచే వివిధ గ్రామాల్లో పర్యటించారు. కంచికచర్ల మండలం చెవిటికల్లు లో పర్యటించి అన్నదాతలతో ముచ్చటిస్తూ యోగక్షేమా లను అడుగుతూ ఎరువుల పరంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆయా ప్రాంతాల్లో ఎరువుల సరఫరా తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లా డుతూ అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని, రైతు బాగుంటేనే గ్రామం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని.. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి రైతు బాగోగులు, వ్యవసాయ రంగ అభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. అవుట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, అక్కడ అందుబాటులో ఉన్న ఎరువులు, వచ్చే వారంలో వచ్చే ఎరువుల వివరాలు తదితరాలకు సంబంధించిన సమాచారాన్ని వివరించడంతో పాటు పంట దశ ప్రకారం వినియోగించాల్సిన ఎరువుల మోతాదు, నానో యూరియా ప్రయోజనాలను కూడా వివరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పటిష్ట ప్రణాళిక ప్రకారం సజావుగా యూరియా, ఇతర ఎరువుల సరఫరా జరుగుతోందని, అవసరానికి అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. రియల్ టైమ్ ఇన్ఫర్మేషన్‌తో ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రభుత్వం నిరంతరం పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ కే బాలకృష్ణ, కంచికచర్ల తహసీల్దార్ జి. నరసింహా రావు, ఆర్ఐ వెంకట్, సొసైటీ అధ్య క్షులు గోగుల కుంట రామకృష్ణ, బాజీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను



విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :
పెనమలూరు, కంకిపాడు, మచిలీపట్నం టౌన్, పెడన రూరల్, నాగాయలంక, అవనిగడ్డ, హనుమాన్ జంక్షన్, గుడ్లవల్లేరు, ఉయ్యూరు, పామర్రు, మోపిదేవి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

వరల్డ్ ఆర్చరీలో భారత్ అత్యుత్తమ ప్రదర్శన

- ఉత్కంఠభరితంగా భారత్-నెదర్లాండ్ టీమ్‌ల మధ్య ఫైనల్ మ్యాచ్
- సిల్వర్ మెడల్ సాధించిన భారత ఆర్చర్లు జ్యోతి సురేఖ, రిషబ్ యాదవ్
- భారత ఆర్చర్‌లకు శాప్ ఛైర్మన్ అభినందన

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: అంతర్జాతీయ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకున్న భారత ఆర్చర్‌లు వెన్నం జ్యోతి సురేఖ, రిషబ్ యాదవ్‌లకు శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు తెలియజేశారు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో హ్యుందాయ్ అంతర్జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్ టీమ్‌పై భారత ఆర్చర్‌లు జ్యోతి సురేఖ, రిషబ్ యాదవ్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రజత పతకం సాధించారు. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో తమదైన శైలిలో ప్రతిభను కనబరిచారని, 74 దేశాల మధ్య జరిగిన వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత సత్తా చాటిచెప్పారంటూ శాప్ ఛైర్మన్ ప్రశంసించారు. 2021 తర్వాత వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఇది రెండవ సిల్వర్ మెడల్ కావడం హర్షణీయమని వివరించారు. ఫైనల్ మ్యాచ్‌లో అసామాన్యమైన మీ ప్రదర్శన భారత క్రీడాకారులకు, దేశప్రజలందరికీ గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి క్రీడాప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు.

మేరీ మాత పుట్టినరోజు వేడుకలకు ఆర్థిక సాయం



విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్రగడ ఆర్‌సీఎం చర్చ్ ప్రాంగణంలో ఈనెల 8వ తేదీన అనగా నేడు (ప్రపంచ మాత) మేరీ మాత పుట్టినరోజు వేడుకలకు వెంట్ర ప్రగడ పులవర్తి గూడెంనకు చెందిన టిడిపి నాయకుడు రాచూరి ప్రభుదాస్ (బుడ్డాలు) పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి చేతుల మీదుగా రూ. 30వేలు ఆర్.సి.యం చర్చి కమిటీ సభ్యులకు అందించినట్లు చలసాని ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు.

యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-తెనాలి : రైతుల అవసరాలకు తగినంతగా ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్ సిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ విమర్శించారు. ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఈనెల 9వ తేదీన తెనాలిలో భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అన్నదాత పోరు కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. రైతు సమస్యలపై సబ్ కలెక్టర్ కార్యలయం వద్ద నిరసన జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-తాడేపల్లి : సీతానగరం శ్రీ రామకృష్ణ హైస్కూల్ 1986-87 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల రెండవ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ప్రాతూరు రోడ్డులోని ప్రముఖ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో నాడు పాఠశాలలో చదివిన దాదాపు 50 మంది ఆనాటి విద్యార్థులు హాజరైనారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. నాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను తలచుకున్నారు. 38 సంవత్సరాల క్రితం జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఉల్లాసంగా ఆడి పాడారు. ఆటపాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ప్రతి సంవత్సరం అందరం కలుసుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానం చేసారు. పూర్వ విద్యార్థులు బి.చందు, డి.రామకృష్ణారెడ్డి, సీతారెడ్డి, నాగరాజు, మధు, ఉదయలక్ష్మి, కొండమ్మ, ఉషా తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

రూ.1,01,116 లడ్డు దక్కించుకున్న శ్రీనివాస్

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తాడేపల్లి బైపాస్ రోడ్డులోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, హంస అవార్డు గ్రహీత కళారత్న కళాపోషకులు కోమటి జయరాం, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ సారధ్యంలో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, టీడీపీ ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు 11 రోజులపాటు అత్యంత వైభవంగా జరిగాయి. నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో 28 కేజీల లడ్డు వేలం పాటలో అరవపల్లి శ్రీనివాస్ రూ.1,01,116లకు లడ్డును దక్కించుకున్నారు. అనంతరం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేపాటి కోటేశ్వరరావు, కోగంటి ప్రసాదు, కోగంటి వెంకటేశ్వరరావు, మొవ్వా నారాయణ, వెనిగండ్ల వేంకటేశ్వరరావు, పొగర్తి నాగేశ్వరరావు, వేమూరి రవి, ప్రభంజన, వేమూరి వీర రాఘవయ్య, కొడాలి సత్యనారాయణ, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'అభయ' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : అభయ అనే పదం వ్యక్తి ధైర్యానికి, నమ్మకానికి ప్రతీక. ఇది వ్యక్తి సొంతానికే కాకుండా సమాజానికీ విశ్వానికీ ధైర్యాన్ని కల్పించే శక్తిగా నిలుస్తుంది. విశ్వం గమ్యం కూడా అభయపూరితమైన స్థితిని చేరుకోవడమేనని కమ్యూనిస్టు ఇండియా జాతీయ కార్యదర్శి తోట సంగమేశ్వరరావు(సంగమ్) అన్నారు. ఆయన స్థానిక బాప్టిస్ట్ పేటలో జరిగిన డాక్టర్ పి.అనిత రచించిన 'అభయ - ది డెస్టినీ ఆఫ్ యూనివర్స్' పుస్తకావిష్కరణలో పాల్గొని ప్రసంగించారు. వ్యక్తి నుంచి విశ్వం వరకు అభయ పూరితమైన గమనాన్ని, గమ్యాన్ని ఈ పుస్తకం ప్రతిబింబిస్తోందని ఆయన ప్రశంసించారు. మహిళా రచయితలు ఇలాంటి ప్రగతిశీల రచనలతో సమాజంలో ఆలోచనలకు దోహదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రచయిత డాక్టర్ అనిత, అధ్యాపకుడు కుమార్ పాల్గొన్నారు.

పీపీపీ విధానం మానుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం పది మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో కొనసాగిస్తామని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ విధానం వలన నిరు పేదలకు వైద్యం దూరం అవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం యధావిధిగా పనులు చేపట్టి ముందుకు తీసుకుపోవాలని కోరారు.

రజక బాలబాలికలకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రజక బాలబాలికల విద్యాప్రోత్సాహక అసోసియేషన్ కన్వీనర్ నిడుబ్రోలు సాంబశివరావు ఆధ్వర్యంలో స్థానిక రజక కమ్యూనిటీ హాల్లో బీసీ సంక్షేమ వసతి గృహాలలో ఉండే రజక బాల బాలికలకు విద్యా ప్రోత్సాహక బహుమతులు గా స్కూల్ బ్యాగులు, బెడ్ షీట్స్, టవల్స్ బహుమతులు, రజక ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలతో దుశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి రజక విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం అభినందనీయమని అన్నారు. నిడుబ్రోలు సాంబశివరావుని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయా జాతుల బీదల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రజక జాతి అభివృద్ధి చెందాలంటే రజక విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక సమానత్వం కలుగుతుందని విద్యను ప్రోత్సహించాలని తెలిపారు. దేవరపల్లి హరిప్రసాద్ రమేష్ బాబు, ఐదియాల సాంబశివరావు, కోటేశ్వరరావు పర్యవేక్షణలో ప్రముఖులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సుమిత్రాదేవి, రజక సీనియర్ నాయకులు కొండపాటూరు సాంబశివరావు, సంజీవరావు, లాయరు టి శ్రీధర్, చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు భాస్కరయ్య, జాతీయ బిసి బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుకు సత్కారం

విశాలాంధ్ర-తుళ్లూరు : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఉద్యమ కెరటం, అక్షర దీపం, స్నేహశీలి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, మండలంలోని నెక్కల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిహెచ్ ఆదినారాయణను ఎంపిక చేయడం సంతోషదాయకమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆదినారాయణకు యూటీఎఫ్ మండల శాఖ శుభాకాంక్షలు తెలిపింది. యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అడివి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి టి.భాస్కరరావు, గౌరవాధ్యక్షులు ఎ.కోటేశ్వరరావు, టి.ఉమ మహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, ఎ.కళ్యాణ్, టి.పూర్ణచంద్రరావు, ఎం.ఈశ్వర్‌నాథ్, ఎం.ఉమామహేశ్వరరావు, ఎండీ ఖాసీం తదితరులు ఆదివారం ఆదినారాయణకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

పద్మశాలి ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర కార్యాలయం రామలింగేశ్వరపేటలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారికి అభినందన సత్కార కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జీవీ రామకృష్ణ, తెనాలి శాఖ ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల సుబ్బారావు, కోశాధికారి తిరువీధుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మాచర్ల నాగేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు కొలకలూరు, ఉపాధ్యాయులు ఆకురాతి హరివరప్రసాద్, దివి ఉమాదేవి, మాచర్ల లీలా శ్రీనివాసమూర్తి, ఆరికాటి బాలసుబ్రమణ్యంలకు అభినందన సత్కారం చేశారు. పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు జీవీ రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో నైపుణ్యంతో విద్యార్థులకు విద్యాబోధన చేయడం, సమర్థవంతంగా విధులు నిర్వహించి అధికారుల, ఉద్యోగ, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మన్ననలు పొందడం మన పద్మశాలి సామాజిక వర్గమునకు ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించడం గర్వముగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కటకం వెంకటప్రసాద్, ఓంకార్ గ్రాఫిక్స్ అధినేత, తెనాలి శాఖ ఉపాధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, కందుల శ్రీనివాసరావు, కౌతరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల కోలాహలం

విశాలాంధ్ర-తెనాలి : కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ఉత్సాహంగా జరిగింది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులు ర్యాలీగా వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. టిడిపి నుండి చైర్మన్‌తో సహా 7మంది, జనసేన నుండి 4, బిజెపి నుండి ఒక అభ్యర్థి చొప్పున మొత్తం 12 మంది డైరెక్టర్ పదవులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

రక్తికట్టించిన పౌరాణిక పద్య నాటక ప్రదర్శన

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ విజయవాడ వారి సహాయ సహకారములతో శ్రీ తిరుమల కళ నాట్య మండలి ఆధ్వర్యంలో తాడికొండ మండలం రావెల గ్రామం నందు శ్రీ రామాంజనేయ యుద్ధం(వార్ సీను), సత్య హరిశ్చంద్ర(పూర్తి నాటకం) పౌరాణిక పద్య నాటక ప్రదర్శన జన రంజకంగా ఆదివారం ప్రదర్శించినారు. ఇందులో గుర్రపుసాల శ్రీనివాసరావు, వెనిగళ్ళ బ్రహ్మయ్య, మందపాడు కోటేశ్వరరావు, కలేకూరి వెంకటప్పయ్య, రావెల కోటేశ్వరరావు, మినగల్లు సుధాకర్, చావలి శ్రీనివాసరావు, ఆర్టీసీ దాసు, గుర్రపు శాల వెంకటేశ్వర్లు, ఎర్రాకుల బుల్లయ్య, కే. గురునాథం, కాసిం పీరా, మురళీకృష్ణ, సత్యకుమారి, శాంతి, కుమారి సాయి తదితర కళాకారులు పాల్గొని తమ గానామృతంతో ప్రజలను రంజింపజేసి ప్రేక్షకులను ఓలలాడించినారు.

ఘనంగా ఆవిర్భావ సంబరాలు

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావం సందర్భంగా పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఎదురుగా ఉన్న ఆర్యవైశ్య సంఘం ఆఫీసు నందు స్టేట్ కమిటీ కన్వీనర్ కలం కౌంటర్ రవి మరియు కన్వీనర్ల పిలుపుమేరకు ఘనంగా ఆవిర్భావ సంబరాలు వినుకొండ కాకతీయ ఇంచార్జ్ అన్న మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు జొన్నలగడ్డ బాబ్జి, ప్రధాన కార్యదర్శి రెడ్డి నగేష్ బాబు, గౌరవ అధ్యక్షులు తాతా సత్యనారాయణ, కోశాధికారి పెండాల సురేష్ బాబు, వాసవి క్లబ్ సభ్యులు గజవల్లి పవన్ , మండవ కిరణ్ , చిలంకూరి కోటేశ్వరరావు విలేకరులు యస్.నరసింహారావు, దేసు విద్యా సాగర్, దేవరశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి నగేష్, దేవి శెట్టి శివ బాల కోటేశ్వరరావు, సన్నిధి వెంకట శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

దర్గాను సందర్శించిన అజీజ్

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాను ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణ అధికారి మహమ్మద్ అలీ ఆదివారం పెదకాకానిలోని హజరత్ సయ్యద్ ఔలియా దర్గాను సందర్శించారు. ముందుగా దర్గాలో సాంప్రదాయ బద్దంగా ఫాతేహాలు చదివించి పిమ్మట దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాజా మస్తాన్‌తో దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి దర్గా అభివృద్ధి కోసం తగు సూచనలు, సలహాలు అందజేశారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ సార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక ఆర్టీసీ కాలనీలో పారిశుద్ధ్య కార్మికులకు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది.. ఎలా వ్యాపించదు.. హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర విషయాలపై అవగాహన కలుగజేశారు. అనంతరం గుంటూరు జిజిహెచ్ ఏఆర్ టి కౌన్సిలర్ సందీప్ కో ఆర్డినేటర్ ఎం. సునీత మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్న చూపు చూడరాదన్నారు. వారిని సమాజంలో అందరిలాగానే చూడాలని సూచించారు. హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి, సుఖ వ్యాధుల చికిత్స కోసం ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్ 1097 కు కాల్ చేసి తగు చికిత్స మందులు అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఏఆర్టి సెంటర్ సిబ్బంది సివిల్ హెచ్ మాణిక్యం, శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.